# అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

- 24 కేజీల గంజాయి స్వాధీనం.. ఏడుగురు అరెస్టు



సూళ్లూరుపేట, మార్చి 12 ప్రభాతవార్త : ఆంధ్రా నుంచి తమిళనాడుకు అక్రమంగా గంజాయి తరలించే అంతర్‌రాష్ట్ర ముఠాను సూళ్లూరుపేట పోలీసులు వలపన్ని ఆదివారం పట్టుకున్నారు. నాలుగురోజుల క్రితం భారీస్థాయిలో గంజాయిని పట్టుకొని నలుగురు నిందితులను అరెస్టు చేసిన నేపథ్యంలో తిరిగి అదే రీతిలో 24 కేజీల గంజాయిని పట్టుకున్నారు. దీని విలువ 3 లక్షల 84 వేల రూపాయలు ఉంటుంది. దీంతో పాటు 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయుడుపేట డీఎస్పీ ఎం.రాజగోపాల్‌రెడ్డి స్థానిక పోలీసుస్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడారు. గంజాయి తరలిస్తున్న ముఠా గురించి సమాచారం అందడంతో జిల్లాఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట పోలీసులు రైల్వేఫీడర్స్ రోడ్డులోని పోస్టాఫీసు వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాను పట్టుకున్నట్లు తెలిపారు. అల్లూరు సీతారామరాజు జిల్లా దోతుగడ్డ జంక్షన్ చింతపల్లి మండలానికి చెందిన మహ్మద్ బారీద్, దేవరపల్లి గ్రామం గూడం కొత్తపల్లి మండలానికి చెందిన సహ్రబార్ సాదిక్‌ను అరెస్టు చేశారు. అలాగే చెన్నై పెరియానతం గ్రామానికి చెందిన చెంగల్‌పట్టు జిల్లా నివాసి జె.మారియప్పన్, చెన్నై కెపిపార్క్ పులియన్‌తోపుకు చెందిన తమ్మని, ఎ.రమణి, చెన్నైలోని తురైపాకంకు చెందిన మనిమేఘలై, శివకుమార్‌లను అరెస్టు చేశారు. వీరి వద్దనుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 3 లక్షల 84 వేల రూపాయలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. వీరిలో మహిళలు హైటెక్ పద్ధతుల్లో గంజాయి అక్రమ రవాణా చేపడుతున్నారని అన్నారు. ఈ కేసులను ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సూళ్లూరుపేట సిఐ వెంకటేశ్వరరెడ్డి, సూళ్లూరుపేట ఎస్‌ఐలు రవిబాబు, ఎం.జ్ఞానశేఖర్, తడ ఎస్‌ఐ జెపిశ్రీనివాసరెడ్డి, శ్రీహరికోట ఎస్‌ఐ ఎం.మనోజ్‌కుమార్, సిబ్బంది ఎన్.శీనయ్య, ఎస్.కిషన్, ఎన్.గిరిబాబు, జె.రజని, బి.అంకమ్మలను అభినందించారు. వీరికి తిరుపతిలో జరిగే క్రైమ్ మీటింగ్‌లో ఎస్పీ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారని ఆయన తెలిపారు.




## అక్రమార్కుల పాలిట... పోలీసులు సింహస్వప్నంగా మారాలి

-అనంతపురం రేంజ్ డిఐజి రవి ప్రకాష్
-పోలీసులు ప్రజలతో సత్సంబంధాలతో మెలగాలి!!



సమావేశంలో ప్రసంగిస్తున్న డిఐజి రవి ప్రకాష్

రామకుప్పం, మార్చి 12 ప్రభాతవార్త : సమాజంలో అక్రమార్కులు, సంఘ విద్రోహక శక్తుల పట్ల పోలీసులు సింహస్వప్న ంగా మారాలని అనంతపురం రేంజ్ డిఐజి రవి ప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం రామకుప్పం పోలీస్ స్టేషన్‌లో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామాల్లోని పోలీస్‌స్టేషన్లు తనిఖీ చేసి రికార్డులు పరిశీలిస్తే పోలీసుల పనితీరు ఎలా ఉందో తెలుస్తుందన్నారు. పోలీసులు మొక్కుబడిగా కేసులు నమోదు చేసి విధులు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుదారులకు తప్పక ఎఫ్ఐఆర్ కాపీలను అందించడం పోలీసుల బాధ్యత అన్నారు. ఇటీవలి కాలంలో గంజాయి అమ్మకాలు పెరిగాయని గంజాయి వాడకంతో యువత, పలు కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. దీనిపై ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే ప్రజలు కూడా ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. రామకుప్పంలో డా॥ అంబేద్కర్, ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాల ఏర్పాటు సమస్యను విలేకరులు డిఐజి దృష్టికి తీసుకెళ్లగా త్వరలోని జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీతో చర్చించి సమస్యను కొలిక్కి తీసుకువస్తామన్నారు.కార్యక్రమంలో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, రూరల్ సిఐ రియాజ్ అహ్మద్, ఎస్సై కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు... పక్కా బందోబస్తు

- ప్రశాంత పోలింగ్‌కు పకడ్బందీ చర్యలు



చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి

చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త: జిల్లాలో సోమవారం జరుగనున్న ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పక్కా బందోబస్తు చేపట్టి పూర్తి చేశామని డిఎస్పీ శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు జిల్లాలో 33 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 16 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి ఆ పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బలగాలతో పాటు ఎపిఎస్‌పి బలగాలను నియమించి పోలింగ్ పక్కాగా నిర్వహించడానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల వరకు ప్రజలు ఎవరు వుండకుండా చర్యలు తీసుకొంటామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది గుర్తింపు కార్డులు కల్గిన ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. పోలింగ్ కేంద్రం లోపలికి ఎవ్వరు ఇంకు, నీరు, మొబైల్ ఫోన్లు తీసుకెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూ లైన్లలో ఓటర్లను తనిఖీ చేసి లోపలికి పంపాలన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించి పూర్తి చేయడానికి .ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేసి స్ట్రాంగ్ రూమ్ నుండి పోలింగ్ కేంద్రం వరకు బ్యాలెట్ బాక్కులకు ఎస్కార్ట్ వుండేలా ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు 12 పోలీస్ రూట్ మొబైల్‌లు ఏర్పాటు చేసి ఒకొక్క రూట్ మొబైల్‌కి ఒక ఎస్ఐ ఇన్‌ఛార్జిగా నియమించి మొత్తం 48 మంది సిబ్బందితో ఎన్నికల పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిత్యం పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకొంటున్నామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 3 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 5 స్ట్రయికింగ్ ఫోర్స్‌లో ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారిని ఇన్‌ఛార్జిగా నియమించి మొత్తం 25 మంది సిబ్బందితో నిత్యం నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఒక స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ టీమ్‌కు చిత్తూరు డిఎస్పీ ఇన్‌ఛార్జిగా వుండి ప్రతి మండలంలో తిరిగి ఎన్నికల పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకొంటామన్నారు. అలాగే ఓట్ల లెక్కింపు జరిగే ఎస్వీసెట్‌లోని రిసెప్షన్ కౌంటర్ వద్ద 6 కౌంటర్లను ఏర్పాటు చేసి ఈ కౌంటర్ వద్ద ముగ్గురు డిఎస్పీలు, ఐదు మంది ఇన్స్‌పెక్టర్లు, ఇద్దరు ఆర్ఐలు, ఏడు మంది ఎస్ఐలు 55 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు ఓటర్లను సొంత వాహనాల్లో పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకురాకూడదన్నారు. ఇలా జరిగితే వచ్చిన వాహనంను సీజ్ చేసి వాహనదారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఆయన స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి మినహా మిగిలిన వారెవ్వరు పోలింగ్ బూత్‌లోకి వెళ్ళకూడదన్నారు. పోలింగ్ అనంతరం ఎక్కడా ముందస్తు సంబరాలు జరుపుకోకూడదని రాజకీయ పార్టీల నేతలకు ఆయన హెచ్చరించారు.

## వైకాపా ఇదే తరహాలో సుపరిపాలన సాగించి... వందేళ్ళు పూర్తి చేసుకోవాలి

- వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నో ప్రతికూలతలను ఎదుర్కొని విజయపథంలోకి
-నారా లోకేష్ సవాల్ అంటూ పలాయనం చిత్తగించారు
-వైకాపా 13వ ఆవిర్భావ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి





తిరుపతిరూరల్, మార్చి12 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి ఇదే తరహాలో సుపరిపాలనను కొనసాగించి, పార్టీని వందేళ్ళు పూర్తి చేసుకోవాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ సి.యం. జగన్ అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, పార్టీని విజయపథంలో నడిపించారన్నారు. స్వార్థపరుల కుట్రలకు, కుంత్రాల ప్రతికూలతల నడుమ పార్టీని సమర్థవంతంగా నడిపించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ఆవిర్భవించి 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలలో ఆవిర్భావ సంబరాలవేడుకలు అంబరానన్ని అంటాయన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో మరింత ఉత్తేజాన్ని నింపాయన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. నారా లోకేష్ పాదయాత్రలో సవాల్ అంటూ పలాయనం చిత్తగించారని ఏద్దేవ చేసారు. లోకేష్ సవాల్‌కు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. తెలిసీ తెలియకుండా, చిన్న పెద్ద తేడా లేకుండా నోటి ఎదివస్తే అది లోకేష్ మాట్లాడేస్తున్నాడని, టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో మాత్రం చెప్పడం లేదన్నారు. మాజీ మంత్రి అమర్నాధరెడ్డి స్లిప్‌లను వ్రాసిస్తూ, లోకేష్‌చే అసత్యాలు పలికిస్తున్నారని ఆరోపించారు. అమర్నాధరెడ్డి కూడా చర్చలకు సిద్ధమన్నారు. ఇప్పుడు ఎందుకు రాలేదో చెప్పాలని ప్రశ్నించారు. పార్టీ ఆవిర్భావ సంబరాలలో టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, వైకాపా సీనియర్ నేత యం.ఆర్,సి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరకు... సర్వం సిద్ధం



చిల్లకూరు, మార్చి 12 ప్రభాతవార్త : మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న ముత్యాలమ్మ అమ్మవారి జాతర సంబందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఇఒ కొమ్మలపూడి నవీన్ కుమార్ జాతరపై విలేఖర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఎంతో ప్రాముఖ్యమైనదని ప్రతి ఏటా ఉగాది ముందు వచ్చే మంగళవారం నుండి శుక్రవారం వరకు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఈ జాతర ఈనెల 14 నుండి 17 వరకు జరుగుతుందని అన్నారు.గూడూరు ఆర్‌డిఒ కిరణ్‌కుమార్ సలహాల మేరకు ఈ ఏడాది తమిళనాడు,కర్నాటక తెలంగాణా ఆంధ్రా రాష్ట్రాల నుండి సుమారుగా 6 నుండి 7 లక్షల మంది భక్తులు రావడం జరుగుతుందని అన్నారు. ముత్యాలమ్మ పోలేరమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్ని శాఖల అధికారల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. డిఎస్‌పి సూర్య నారాయణరెడ్డి ఆద్వర్యంలో సిఐ దశరథరామారావు,,ఎస్ఐ బి.గోపాల్ పర్యవేక్షణలో గట్టి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని చెపారు.. భక్తులు కనుపూరుకు వచ్చేందుకు వాహనాలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కోట,గూడూరు నుండి వచ్చే వాహనాలకు రహదారులు మరమ్మత్తులు చేయడం జరిగిందని అన్నారు.సిలికా మైనింగ్ గుంటల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జాతర జరుగు నాలుగురోజులు సిలికా లారీలు నిలిపివేయడం జరుగుతుందని అన్నారు.జాతర సమయంలో భక్తులకు దాతల సహాయంతో మజ్జిగ,మంచినీరు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. జాతర మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగివుందని అన్నారు.ఈ ఏడాది పాలక మండలి లేకపోవడంతో పూర్తి భాద్యత అధికారులపై ఉందన్నారు.భక్తులకు అధికారులు ఎక్కడ అసౌకర్యాలు కలగకుండా 24 గంటలు పర్యవేక్షణలో ఉంటారని అన్నారు. భక్తులు వేసవి తీవ్రతను తట్టుకునేందుకు ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం చుట్టు చలువ పందిళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని అదే విదంగా ముత్యాలమ్మ గుడి వద్ద నుండి పోలేరమ్మ గుడి వరకు చలువపందిళ్ళు ఏరా ్పటు చేయడం జరిగిందని అన్నారు.భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లు 100 రూపాయాలు,40 రూపాయాలు,20 రూపాయాలు టికేట్లు ఏర్పాటుతోపాటు క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.భక్తులు అధికారులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో జాతర జరిగేలా కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో ఆలయ కమీటి ఎకె్స అఫిషియా మెంబర్ చాకిరి రమణయ్య,పూజారి శివస్వామి,ఆలయ సిబ్బంది ఉన్నారు.

## మిధున్‌రెడ్డి గారూ... చర్చలకు మేము సిద్ధం

-టిడిపి నేత బొజ్జలసుధీర్‌రెడ్డి సవాల్



సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, మార్చి 12 ప్రభాతవార్త : రాజంపేట పార్లమెంటు సభ్యులు, వైసిపి నేత పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డితో తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి స్పష్టంచేశారు. ఆదివారం పార్టీ కార్యాయలంలో ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తన యువగళం పాదయాత్రలో అభివృద్ధి గురించి మంత్రి పెద్దిరెడ్డి కుటుంబా నికి సవాల్ విసిరితే ప్రజాస్వామ్య బద్దంగా స్వీకరించకుండా అనుచరులచే విమర్శలు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాపాల పెద్దిరెడ్డి, పాపాల అనురుచరులచే విమర్శలు చేయిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న వైసిపి పరిస్థితిని ఉద్దేశించి నారాలోకేష్ వ్యాఖ్యలు చేశారన్నారు. నారాలోకేష్ చేసిన సవాల్ కేవలం అభివృద్ధికి సంబంధి ంచినది మాత్రమే అన్నారు. అయితే పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి ఇది అర్థం చేసుకో కుండా నారా లోకేష్‌ను, టిడిపి నాయకులను విమర్శించడం తగదన్నారు. ఇది ప్రజాస్వామ్యమా? పద్దతులకు విరుద్దగమా అని పేర్కొన్నారు. నారాలోకేష్ యువ గళం మార్గం మార్చి తంబళ్ళపళ్ళెకు ఎలా పోతున్నారు. పాయాత్ర మార్గంలో అభివృద్ధిపై తాము ఇప్పటికీ చర్చలకు సిద్దమన్నారు. శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో నారాలోకేష్ యువగళం పాద యాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించారని తర్వాత పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డితో కలసి తాము చర్చలకు స్వాగతిస్తామ న్నారు. వైసిపి నేతులు శ్రీకాళహస్తిలో ఓటర్లకు డబ్బు పంపిణీచేస్తున్నారని ఉపాధ్యాయులకు రూ.5వేలు, పట్టభద్రులకు రూ.500లు పంపిణీచేస్తున్నారన్నారని మండిపడ్డారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడులో ఒకే ఇంటి చిరునామాతో 11 దొంగ ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిదందన్నారు.

## మీతిమీరుతున్న గ్రావేల్ క్వారీ ఆగడాలు

- అనుమతులను ఖాతరు చేయని త్రవ్వకాలు -నిద్రావస్థలో అధికారయంత్రాంగం



సత్యవేడు, మార్చి 12 ప్రభాతవార్త: గ్రావేల్ క్వారీల ఆగడాలు రోజు రోజుకు మీతిమీరి పోతున్న పరి స్థితి సత్యవేడు మండలంలో నెలకొని ఉంది. ఇక్కడి క్వారీ నిర్వాహకులు అనుమతులను లెక్క చేయకుండా అనుమతులకు మించి త్రవ్వకాలను ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. దీంతో గ్రావెల్ తరలింపులును తమిళనాడు ప్రాంతాలకు నిర్వీరామంగా సాగిస్తున్నారు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దు ప్రాంతం కావడం మూలంగా ఇక్కడ సహజ వనరులు దోపిడికి అడ్డు అదుపులేకుండా పోతోంది. ఈ క్వారీలు లక్షలాది క్యూబిక్ మీటర్లు మేర త్రవ్వకాలు జరుపుతున్నా సీనరేజ్ బిల్లుల్లో సంబంధిత ఏజెన్సీ వాటిని స్వల్పంగా నమోదు చేస్తుండటం పలు అనుమానాలకు తావిస్తుంది. మండలం లోని కన్నావరంలో రెండు క్వారీలు, జడేరిలో రెండు క్వారీలు, వానెల్లూరు, ఏఎం పురంలో ఒక్కోటిచెప్పున ఈ గ్రావేల్ క్వారీలును నిర్వహిస్తున్నారు. ఈక్వారీలన్నింటి నుంచి కూడా ఒక్క తమిళనాడుకే అడ్డ గోలుగా రేయింబవళ్ళు గ్రావేల్ తరలింపులు సాగుతున్నాయి. ఇక్కడి క్వారీల నిర్వాహణపై సంబంధిత అధికార యంత్రాంగ పర్యవేక్షణ నిద్రావస్థలోకి మారడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-వ్యవస్థలో లోపం.. ప్రజల పాలిటశాపం**

ప్రభుత్వశాఖా పరమైన వ్యవస్థలు చేతివాటం ప్రజల పాటిట శాపంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రావేల్ క్వారీ నిర్వాహణ ను క్రమబద్ధం చేయాల్సి న ప్రభుత్వ వ్యవస్థలు కనుచూపుమేర కానరాకుండా పోతున్నాయని వాపోతున్నారు. పది, పదెండు చక్రాల భారీ లారీలు గంటల వ్యవధిలో వందల తరబడి రాకపోక జరుపుతూ రోడ్లు, పర్యావరణాన్ని పూర్తి విధ్వంశానికి గురిచేస్తున్నా శాఖా పరమైన చర్యలు శూన్యంగా ఉన్నాయి. ఏదిఏమైనా క్వారీలు నిర్వహించే అనుమతులు ప్రభుత్వం కల్పించి, అధికారికి అనుమతులు ఇచ్చినా..దానికి మించి జరుగుతున్న కార్యకలాపాలపై చర్యలు లేకపోవడం వ్యవస్థలోని సంబంధిత అధికారుల చేతివాటానికి నిదర్శనంగా కనిపిస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజల సమస్యలును గుర్తించి పరిష్కరించే దిశగా వ్యవస్థలు పనిచేయకపోతే ఎదురయ్యే పరిణామాలకు బాధ్యత వహించక తప్పదని విమర్శకులు విశ్లేషిస్తున్నారు.

## వైఎస్ఆర్ జ్ఞాపకాలు, ఆశయాల తగ్గట్టు జగన్ పరిపాలన

-13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో మంత్రి రోజా



13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో మంత్రి రోజా, నాయకులు

నగరి,మార్చి 12 ప్రభాతవార్త: నగరి వైసీపీ క్యాంప్ కార్యాలయంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంత్రి రోజా ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నాయకులకు పంచి పెట్టారు. పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి నగరి మున్సిపల్, మండల నాయకులు పాల్గొన్నారు. పార్టీజెండాను రెపరెపలాడించిన కార్యకర్తలకు అభిమానులకు, నాయకులకు జగన్మోహన్‌రెడ్డికి పార్టీ 13 ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెన్నుపోటు ధీరడైన చంద్రబాబుకి వెన్నులో వణుకుపుట్టించిన పార్టీ వైసీపీ పార్టీ కేంద్ర స్థాయిలో అధినేతలకి ఎదురెల్లి స్థాపించిన పార్టీ వైసీపీ జ్ఞాపకాలు, ఆశయాల తగ్గట్టు పరిపాలన అందించాలన్న దృఢ సంకల్పంతో జగన్మోహన్‌రెడ్డి వైసీపీ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. జైల్లో కేసులు పెట్టి తనపై కత్తులతో దాడి చేసి ఎన్ని అడ్డంకులు సృష్టించిన అవమానాలను సైతం చిరు నవ్వుతో స్వీకరించిన నిలబడ్డాడు కాబట్టే 151 సీట్లతో ఆయనను రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిని చేశ్వారు. కేంద్ర పెద్దల సైతం ఆదరించే శభాష్ అనిపించుకున్న జగనన్న మన పార్టీ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి అవ్వడం మన అదృష్టమన్నారు. ఎంతో మంది నాయకులు వస్తారు పోతారు చరిత్రలో నిలిచిపోరు రాజకీయానికి రాజసం నేర్పించి అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైసు పరుగులు తీస్తూ రాష్ట్రాన్ని నెంబరు వన్ స్థానంలో నిలబెట్టారు జగనన్న. వైసీపీ పార్టీ దేశంలోనే అతిపెద్ద 4వ పార్టీగా అవతరించిందని చెప్పాలంటే అది జగనన్న నాయకత్వమే కారణం కాబట్టి జగనన్నకు సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పరిపాలన అందిస్తున్న జగనన్న నాయకత్వంలో వైసీపీ పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పార్టీగా అండగా ఉంటాం మరింత రాష్ట్రం అభివృద్ధి పరుగులు తీసే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గ నలుమూలల అన్ని ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, అభిమానులు పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో నగరి వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ మండప నిర్మాణం... సాగుతూనే వుంది

*శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ విభాగం పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వారి నిర్లక్ష్యానికి నిదర్శనం రాజగోపురం,బిక్షాల గాలిగోపురం మధ్య ఏళ్ళ తరబడి సాగుతూనే ఉన్న 'దేవాంగుల మండపం' నిర్మాణం. కోటి అంచనాలతో నిర్మిస్తున్న దేవాంగుల మండపం నిర్మాణాన్ని అధికారులు స్థపతి ఆదేశాలంటూ కుడివైపు 30 అడుగులు మార్చారు. మొదట ఈ మండపం నిర్మాణాన్ని తాము తీసుకుంటామని సంఘం పట్టుబట్టి పనులు తీసుకున్నారు.కానీ పునాదులు పూర్తి చేయలేక తమ వల్లకాదని చేతులెత్తేశారు. దాంతో రాతికట్టడాల్లో అనుభవం ఉన్న శ్రీధర్‌రెడ్డికి పనులు అప్పగించారు. ఆయన పనులు తీసుకొని రెండేళ్ళు గడిచినా శ్లాబ్ స్థాయికి వచ్చింది. ఏళ్ళు గడిచిపోతున్నాయి.కానీ నిర్మాణాలు మాత్రం పెరగలేదు. ఇంకెంతకాలం సాగుతుందో ఏమో?*



శ్రీకాళహస్తి, మార్చి 12 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణ నిర్మాణం సందర్భంగా ఆ నాటి రాజులు నిర్ణయాత్మకంగా వ్యవహారించారు.ఇక్కడ దేవాంగుల మండపం ఉండేది. అక్కడ స్వామి అమ్మవార్లను ఉత్సవాలకు తెచ్చినపుడు రాజగోపురం నుంచి మండపం వద్దకు తెచ్చి ప్రతిష్టించి అక్కడ నుంచి వాహనాల మండపంలో ఉంచి వాహనాలపై అధిష్టించి గ్రామోత్సవానికి పంపటం ఆనవాయితి. ఇందుకు నాడు పరిపాలించిన రాజులు దేవాంగుల మండపాన్ని దానికి పక్కనే విడిది గృహం, నిర్వహణకు ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఏర్పాట్లు చేసారు. దానిని దేవాంగుల సంఘం నిర్వాహకులు సత్రం ఎదురుగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని నిర్వహించే వారు.

**గోపుర నిర్మాణానికి తొలగింపు తరువాత నిర్లక్ష్యం:**

శ్రీకాళహస్తిలో శ్రీకృష్ణదేవరాయలు విజయ యాత్రలో భాగంగా ఇక్కడ సుమారు140అడుగుల ఎత్తు గల రాజగోపురాన్ని నిర్మించారు. ఇది సుమారు 400 సంవత్సరాల పాటు మనుగడ సాధించింది. తరువాత శిధిలావస్థకు చేరుకుని 2010లో రాజగోపురం కుప్పకూలింది. గోపుర నిర్మాణానికి దేవాంగుల మండపం అడ్డంగా ఉందని తొలగించారు. తరువాత అదే స్థాయిలో మండపం నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు.2017లో అప్పటి ధర్మకర్తల మండలి,స్థానిక నాయకుడు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కొత్త మండపం నిర్మాణానికి భారీ ఎత్తున శంకుస్థాపన చేసారు. శిలాఫల కానికే పరిమితం అయ్యారు. వారు రెండేళ్ళు పరిపాలించినా దేవాంగుల మండపం నిర్మాణానికి రాయిపడలేదు. తరువాత 2019లో వచ్చిన ప్రభుత్వం తరువాత గత ఏడాది ధర్మకర్తల మండలిని నియమించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి నిర్మాణానికి సంబంధించిన ఫైల్ కదిలించారు. కానీ పనులు మాత్రం మరో శివరాత్రి గడచిపోయింది.కానీ స్వామి అమ్మవార్లను పందిళ్ళలోనే గడిపారు.ఇక మండపం నిర్మాణానికి గతంలో వాస్తుప్రకారం నిర్మాణాలు జరిపితే ప్రస్తుతం ఈ నిర్మాణానికి 30 అడుగులు దక్షిణం వైపుకు జరిపారు.

**మరో నెలలో పూర్తి చేస్తాం:ఇఇ**

శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో నిర్వహిస్తున్న దేవాంగుల మండపం నిర్మాణానికి సంబంధించి ప్రభాతవార్త ఇఇ మురళీధర్‌రెడ్డిని వివరణ కోరగా దేవాంగుల మండపం రూ.కోటితో చేపట్టామన్నారు. అయితే మొదట పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు వదలిపెట్టారని అయితే శ్రీధర్‌రెడ్డిని ఒప్పించి అప్పగించామన్నారు. స్థపతి పరిశీలనలతోనే మండపంను దక్షిణం వైపుకు మార్చామన్నారు. ఇక దేవస్థానం రాళ్ళతోనే పనులు చేపట్టారు. కొత్త రాళ్ళు వచ్చాయని వాటిని భరద్వాజతీర్థంలో నిల్వచేసామన్నారు. మహాశివరాత్రికి కూలీలు ఊర్లు వెళ్ళారని ఉగాది తరువాత వస్తారని వివరించారు. మరో నెలలో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు

## ఎంఎల్‌సి ఎన్నికలకు సర్వం సిద్ధం

నాయుడుపేట, మార్చి 12 ప్రభాతవార్త :



నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నాయుడుపేటలో 4,852 మంది పట్టభద్రులు, 380 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ క్రమంలో ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలియజేశారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు మక్కు వినియోగించు కోనున్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

కుప్పం/శాంతిపురం, మార్చి 12 ప్రభాతవార్త :



తూర్పురాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కుప్పం బాలుర హైస్కూల్, గుడుపల్లె శాంతిపురం, రామకుప్పం మండల కేంద్రాల్లోని జడ్పీ హైస్కూళ్లలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. పట్టభద్రుల ఎన్నికలకు 9పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎన్నికలకు నాలుగు కేంద్రాలను ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లు ఏర్పాటుచేశారు.

## ఘనంగా అక్షయ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం



కుప్పంరూరల్, మార్చి 12 ప్రభాతవార్త :
మండలంలోని దాసేగానూరు సమీపంలోని అక్షయ ఇంటర్నేషనల్ స్కూల్ ద్వితీయ వార్షికోత్స వంను ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్, విశిష్ట అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, బిఆర్‌డి ఆస్పత్రి ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో అత్యాధునిక విద్యా ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయి వసతులతో విద్యాబోధన ప్రారంభించిన అక్షయ స్కూల్ ఫౌండర్ ఛైర్మన్ డా॥ శరవణన్‌ను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య శరవణన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ కుంభాభిషేక పూజల్లో ఎమ్మెల్యే



చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:
చిత్తూరు బజారు వీధిలోని సుందర వినాయకస్వామి దేవస్థాన కుంభాభిషేక కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. కుంభాభిషేక ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు ఆలయ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకి ఆలయ నిర్వాహకులు ప్రసాదం పంపిణీ చేసి ఆశీర్వదించారు.

## నేడు అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు

చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:
ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పురస్కరించు కొని సోమవారం ప్రభుత్వం అన్ని ప్రభుత్వ, ఇతర యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటించింది. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి పోలింగ్ రోజు పాఠశాలల సెలవుపై ప్రకటన రాకపోవడంతో కొన్ని ఉపాధ్యాయ సంఘాలు డిఇఓను కలిసి వినతిపత్రాలను సైతం సమర్పించాయి. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

చౌడేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త :
ఈనెల 13న జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహశీల్దార్ మాధవరాజు తెలిపారు. స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణంలో పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో 1336మంది పట్టభద్రులు, 51మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా వున్నారనీ, వాందరికీ ఓటును వినియోగించుకొనేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. మరోవైపు పుంగనూరు రూరల్ సిఐ మదుసూధన్‌రెడ్డి, ఎస్‌ఐ రవికుమార్‌లు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకొంటున్నారు. ఈమేరకు పట్టణంలో ఈనెల 13వరకు 144సెక్షన్ అమలులో వుంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకొంటున్నామన్నారు.

## మేరీ వృద్ధాశ్రమ నిర్మాణానికి విరాళం

నాయుడుపేట రూరల్, మార్చి 12 ప్రభాతవార్త :



నాయుడుపేట పట్టణంలో గత కొన్నేళ్లుగా సునీత బిన్నీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేరీ వృద్ధాశ్రమ నిర్మాణానికి ఆదివారం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కొందరు రూ.10 వేలు విరాళం అందజేశారు. నాయుడుపేట పట్టణానికి చెందిన మౌళి, మహేంద్ర, మాధవి, మానస, రాజేశ్వరి, ఉజ్వలలు ఆశ్రమ నిర్వాహకులకు రూ.10 వేల నగదు అందజేశారు. సేవాభావంతో ఆర్థిక సహాయం చేసిన దాతలకు ఆశ్రమ నిర్వాహకులు సునీతబెన్ని, జయచంద్రలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలే శరణ్యం

పలమనేరు,మార్చి 12,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఉన్న 9లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు,4 లక్షల మంది పెన్షనర్ల న్యాయమైన డిమాండ్‌ల సాధనకు ఉద్యమాలే శరణ్యమని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గురురాజారావు పేర్కొన్నారు.స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేది జీతాలు,పెన్షన్లు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామప్ప,క్రిష్ణమూర్తి,బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సీని హిరో మన్యం మురళీకి సన్మానం

బంగారుపాళ్యం, మార్చి 12 ప్రభాతవార్త:



బంగారుపాళ్యం మండలం మాధవనగర్‌కు చెందిన సినీ హిరో మన్యం మురళీకృష్ణను ఆదివారం తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మురళీని దుస్సాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సినీ హిరో మురళీకృష్ణ మాట్లాడుతూ తన మొదటి సినిమా జట్టీ విజయం సాధించిందని రెండవ సినిమా మిస్టర్ కళ్యాణ్ సైతం విజయవంతంగా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు భాష్యం వంశీచౌదరి, కోకా ప్రకాష్‌నాయుడు, జనార్ధన్‌గౌడు, లోకనాథంనాయుడు, మంజునాథ్, హేమచంద్రనాయుడు, సుదర్శన్‌నాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కుంభాభిషేకంలో ఎమ్మెల్యే ఆరణి

గుడిపాల, మార్చి 12 ప్రభాతవార్త:



మండల పరిధిలోని సి.బండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వినాయకస్వామి ఆలయ కుంభాభిషేక వేడుకల్లో ఆదివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, నాయకులు రజనీకాంత్, సాయి, శింబు, ప్రసాద్, నీలరాజులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లకు నోటీసులు : కమీషనర్

కుప్పంరూరల్, మార్చి 12 ప్రభాతవార్త :
మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వార్డు వాలంటీర్లకు షోకాజ్ నోటీసులను ఆదివారం మున్సిపల్ కమీషనర్ రవిరెడ్డి జారీ చేశారు. స్రవంతి, మెహ్రూనిసా, ఫయాజ్, గగన్ అనే వాలంటీర్లు ఇటీవల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని 19వ వార్డు కౌన్సిలర్ జిమ్‌దాము కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో వాలంటీర్లకు కమీషనర్ నోటీసులు జారీ చేశారు. 24గంటల్లోగా సంజాయిషీ ఇవ్వాలని లేకు ంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఎంఎల్‌సి పోలింగ్ ఏర్పాట్లు పూరి : కమీషనర్

వెంకటగిరి, మార్చి12 ప్రభాతవార్త :
ఈ నెల 13 వతేదిన జరుగబోవు ఎంఎల్‌సి ఎన్నికలకు పోలింగ్ ఏర్పాట్లని పూర్తియినట్లు కమీషనర్ వెంక్రటామయ్య తెలిపారు. ఆదివారం జడ్‌పి బాలికలల ఉన్నత పాఠశాలలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అందరు ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.

## ప్రణాళికాబద్ధంగా ఎంఎల్‌సి ఎన్నికలు : ఏఎస్పీ

సూళ్లూరుపేట, మార్చి 12 ప్రభాతవార్త :



ఎంఎల్‌సి ఎన్నికలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తిరుపతి ఏఎస్పీ విమలకుమారి, సూళ్లూరుపేట ఆర్డీఓ ఆర్.చంద్రముని తెలిపారు. ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా నిస్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికల కేంద్రంలోకి సూచించిన సమయంలో ఓటర్లు చేరుకొని నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్, ద్రవ పదార్థాలు తీసుకెళ్లకూడదన్నారు. ఎన్నికలు జరిగే బూత్‌ల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఉన్నామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగానికి ప్రతిఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులకు సంబంధిచిన ఏజెంట్లు వారికి సూచించిన సమయంలో పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని కోరారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకు సర్వంసిద్ధం

సూళ్లూరుపేట, మార్చి 12 ప్రభాతవార్త



సూళ్లూరుపేట నియోజకవర్గంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి సోమవారం జరగనున్న పోలింగ్‌లో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బాక్సులను అందజేసే ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం వారిని పోలీసు బందోబస్తు మధ్య సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు 25 రూట్లు ఏర్పాటు చేశారు. 938 మంది ఉపాధ్యాయులు, పట్టభద్రులకు సంబంధించి 15వేల 238మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఒక్కొక్క పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి సూళ్లూరుపేట, నాయుడుపేటలలో రెండేసి పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయగా, పెళ్లకూరు, ఓజిలి, దొరవారిసత్రం, తడలలో ఒక్కొక్క బూత్ ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుంది.

## సూళ్లూరుపేటలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూళ్లూరుపేట, మార్చి 12 ప్రభాతవార్త :



సూళ్లూరుపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం ప్రగతిపథంలోకి వెళుతుందన్నారు. తండ్రి రాజశేఖర్‌రెడ్డి చూపిన మార్గంలోని పయనిస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పారు. ప్రజలందరూ ఆయనకుమద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కళత్తూరు శేఖర్‌రెడ్డి, గోగుల తిరుపాల్, కళత్తూరు సునీల్‌రెడ్డి, కౌన్సిలర్లు సౌజన్య, మీజూరు రామకృష్ణారెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ పోలూరు పద్మ, రాష్ట్ర కృష్ణబలిజసంఘం డైరెక్టర్ తుపాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌కుమార్‌రెడ్డిని కలిసిన జడ్‌పిటిసినేతలు

బాలాయపల్లి, మార్చి12 ప్రభాతవార్త :
బాలాయపల్లి మండల జడ్‌పిటిసి సభ్యులు అమరసాయి, వైసిపి జిల్లా పార్టి అధ్యక్షులు, నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం నాడు మర్యాద పూర ్వకంగ కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛ ం అందేసి అభినందనలు తెలిపారు. పార్టి గెలుపుకు కలిసి కట్టుగ కృషిచేయాలని రామ్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఎఎంసి ఛైర్మన్ ఎస్‌భాస్కరరావు,మండల పరిషత్ ఉపాధ్యక్షులు మురళీ మోహన్‌రెడ్డి, నాయకులు గోపికృష్ణారెడ్డి, సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు కిలిసిన వారిలో ఉన్నారు.

## పోలింగ్ కేంద్రానికి చేరిన బ్యాలెట్ పత్రాలు

కోట, మార్చి 12 ప్రభాతవార్త :
పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియ సోమవారం కోటలోని జడ్పీ బాలుర ఉన్నత పాం శాలలో జరగనుంది. ఆదివారం మధ్యాహ్నం పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సామగ్రితో పాటు బ్యాలెట్ పత్రాలను ఎన్నికల సిబ్బంది ప్రత్యేక బస్సులో తీసుకొచ్చారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ భవాని ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఎస్‌ఐ పుల్లారావు పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పోలీసుల అదుపులో మహిళలు

కోట, మార్చి 12 ప్రభాతవార్త :
కోటలోని ముత్యాలమ్మతల్లి జ్యుయలరి దుకాణంలో కొంతమంది మహిళలు వెండి వస్తువులు చోరీ చేశారు. సమీప దుకాణంలోని సిసి ఫుటేజి సహకారంతో ఎస్‌ఐ పుల్లారావు ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో దుకాణంలో ఆభరణాలు చూస్తున్నట్లుగా నటిస్తూ రూ.50 వేల విలువైన వెండి ఆభరణాలు చోరీ చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఆ సమయంలో దుకాణంలో ఉన్న యజమానురాలిపై మత్తుమందు చల్లి ఆ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు రాజమండ్రి ప్రాంతానికి చెందిన వారుగా పోలీసు అనుమానిస్తున్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

గూడూరు, మార్చి 12 ప్రభాతవార్త :
గూడూరు పట్టణంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు అతిథిగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్స్ పొనకా దేవసేనమ్మ హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేవసేనమ్మ, పురపాలక సంఘం మాజీ ఛైర్‌పర్సన్ కోడూరు కల్పలత కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భవించి 12 ఏళ్లు పూర్తయి 13వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. పార్టీ పెట్టిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చినన తర్వాత ప్రజారంజక పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈ వేడుకల్లో నాయకులు కోడూరు మీరారెడ్డి, బత్తిని విజయకుమార్, మాజీ కౌన్సిలర్ సుకన్య, నాయకులు కోదండరామయ్య, హాసిం, ముని, సాయి, అన్నం మురళి, గిరిబాబు, నరసయ్య, శ్రీధర్‌రెడ్డి, అజీజ్‌ఖాన్, నాజర్, సందాని, బిక్కుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : డీఎస్పీ

గూడూరు, మార్చి 12 ప్రభాతవార్త :
గూడూరు పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాలకు 260 మంది పోలీసులను కేటాయించామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు హజరత్‌బాబు, దశరథరామారావు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

గూడూరు, మార్చి 12 ప్రభాతవార్త :
ఎంఎల్‌సి ఎన్నికల కోసం గూడూరు డివిజన్ పరిధిలో 30 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఓటర్లు తప్పకుండా గుర్తింపు కార్డు తీసుకురావాలని ఆయన సూచించారు. గూడూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎంఎల్‌సి ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డీఓ పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు. డివిజన్ పరిధిలో 22 పట్టభద్రులు, 8 టీచర్స్ ఎంఎల్‌సి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఐదు రూట్లుగా విభజించి పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.

## ఎన్నికల కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : డీఎస్పీ

ఓజిలి, మార్చి 12 ప్రభాతవార్త :



ఓజిలి రెవెన్యూ కార్యాలయం, ఎంఇఓ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. కార్యాలయాల వద్ద ఉన్న వైసీపీ, టీడీపీ నాయకులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్‌ఐ ఆదిలక్ష్మిని ఆదేశించారు. తూర్పురాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రమైన ఓజిలి తహసీల్దార్, ఎంఇఓ కార్యాలయాల పోలింగ్ కేంద్రాల వద్ద డీఎస్పీతో పాటు ఎస్‌ఐ ఆదిలక్ష్మి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. రాజకీయ పార్టీలు ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఓజిలి ఎస్‌ఐ ఆదిలక్ష్మి, ఎఎస్‌ఐ, సిబ్బంది శ్రీనివాసులు, రమేష్ ఉన్నారు.

## గ్రామాలలో విస్తరిస్తున్న వైరల్ జ్వరాలు

పుంగనూరు, మార్చి 12 ప్రభాతవార్త :



వేసవి ఉక్కపోతతో పాటూ గ్రామాలలో అనారోగ్యపరిస్థితులు తెచ్చిపెడుతోంది. మండలంలోని పలుగ్రామాల ప్రజలు ఇటవల కాలంలో వైరల్ జ్వరాల బారిన పడుతున్నారు. పలుగ్రామాలలో ప్రజలు వివిధ రకాల నీటిని ఉపయోగిస్తుండడంతో వ్యాధులు సంభవిస్తున్నా యని తెలుస్తోంది. గ్రామాలలో జ్వరాల బారిన పడుతున్న పేదలు చికిత్స కోసం పట్టణంలో వైద్యులను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర జర్వంతో పాటూ కాళ్ళూ చేతులు నొప్పులు, విపరీతమైన తలనొప్పి వంటి బాధలతో జనం అల్లాడుతు న్నారు. గ్రామాలలో జ్వరలక్షణాలతో వచ్చే పేదలకు సకాలంలో తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నామని ఎంబిటిరోడ్డులోని వైద్యుడు అమరనాథ్ తెలిపారు. గ్రామాలలో ప్రజలు జ్వరాల బారినపడకుండా ఉండాలంటే కాచి వడబోసిన నీరు తాగాలని, కుళ్ళిన పదార్థాలు, రెండవరోజు ఆహారపదార్థాలు వాడరాదన్నారు.

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు

-ఎన్నికల నిర్వహణకు అధికారులు ప్రత్యేక చర్యలు

పలమనేరు,మార్చి 12 ప్రభాతవార్త:
రాయలసీమ తూర్పు నియోజకవర్గం ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు పట్టభద్రుల,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు నేడు(ఈనెల 13)న జరగనున్న తరుణంలో పలమనేరు డివిజన్ పరిధిలో అధికారులు ప్రత్యేక చర్యలను చేపడుతున్నారు.ఇప్పటికే డిఆర్‌ఓ రాజశేఖర్, అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలిన చేపట్టారు.పలమనేరు డివిజన్ పరిధిలోని మండలాలకు స్థానిక పాలిటెక్నిక్ కళాశాల నుండి డిఆర్‌ఓ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేపట్టారు. పలమనేరు డివిజన్ పరిధిలో పట్టభ్రదులకు సంబంధించి 20పోలింగ్ కేంద్రాల ద్వారా 16,872 మంది పట్టభద్రులు,ఉపాధ్యాయులకు సంబందించి 10 పోలింగ్ కేంద్రాల ద్వారా 1,301 మంది ఓటర్లు వారి ఓటు హక్కులను వినియోగించుకోనున్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తోపాటు చేపట్టవలసిన భద్రత చర్యలను డిఆర్‌ఓ రాజశేఖర్ పరిశీలించారు.పలమనేరు ఆర్డీఓ శివయ్య,తహసీల్దార్‌లు,మున్సిపల్ కమీషనర్‌లు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ బాక్సులు..ఎన్నికల సామగ్రి పంపిణీ

కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త :



తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు సర్వం సిద్ధమయ్యాయి. సోమవారం ఉదయం 8గ ంటలనుంచి సాయంత్రం 4గంటల దాకా పోలింగ్ జరగనుంది. ఆదివారం ఉదయం కుప్పం తహశీల్దార్ కార్యాలయం వద్ద కుప్పం, గుడుపల్లె, రామకుప్పం, శాంతిపురం మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులకు ఎన్నికల అధికారులు ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్సులను పంపిణీ చేశారు. కుప్పం డివిజన్ పరిధిలో పట్టభద్రులు 7054మంది, ఉపాధ్యాయులు 457మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో బదిలీల జాతర

శ్రీకాళహస్తి,మార్చి 12 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తీశ్వరాలయంలో మరోసారి గంప గుత్తగా బదిలీలు చోటు చేసుకున్నాయి. అయితే ఎంతో కాలంగా రెగ్యూలర్‌గా పని చేస్తున్న ఉద్యోగులనునిర్లక్ష్యం చేస్తూ హరితాభివృద్ది పథకంలో పని చేసేవారిని అలాగే పలు మార్లు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని అదలం ఎక్కిస్తున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా ఎందుకు జరుగుతుందనేది చర్చనీయాంశంగా మారింది. వారానికొక రోజు బదలీలు ఏమిటనే విమర్శలు చోటు చేసుకున్నాయి. మరి బదిలీలు అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్నాయా? లేక ఎవరి వత్తిడివల్ల అయినా జరుగుతున్నాయా అనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

**పలు బదిలీల వివరాలు:**

ఎస్ఎంకె శ్రీనివాసులుముఖ్యఅర్చకను మణికంఠేశ్వరస్వామి ఆలయం నుంచి రూ.500ల రాహుకేతు మండపానికి బదిలి చేసారు. అమ్మవారి ఆలయంలో పనిని చేస్తున్న అర్చకుడు సిహెచ్ శ్రీకాంత్ శర్మను రూ.750 రాహుకేతు మండపానికి బదిలి చేసారు.రూ.500ల రాహుకేతుదోష నివారణ మండపంలో విధులు నిర్వహిస్తున్న వి.దామోదరశర్మను అమ్మవారికి ఆలయానికి బదిలి చేసారు. ప్రార్థనా గణపతి ఆలయంలో పని చేస్తున్న ముఖ్య అర్చక వై.మహేష్‌బాబును మణికంఠేశ్వరాలయానికి రూ.1500ల రాహుకేతుదోష నివారణ పూజల మండపంలో పని చేస్తున్న అర్చకుడు దర్బా కుమార్‌ను చెంగల్వరాయస్వామి ఆలయానికి,రూ.750ల రాహుకేతుదోష నివారణ మండపంలో పని చేస్తున్న హెచ్‌వి మారుతీశర్మను వేదపారాయణానికి చెంగల్వరాయస్వామి సన్నిధిలో పని చేస్తున్న అర్చకుడు చంద్రశేఖర్‌ను ప్రార్థనా గణపతి ఆలయానికి పదితరం పర్యవేక్షిస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఎస్ శ్రీనివాసులు రాజును ప్రసాదాల ఎపోటుకు శ్రీశైలం నుంచి వచ్చిన జూనియర్ అసిస్టెంట్ షణ్ముగంను స్టోర్స్ పర్యవేక్షణకు ప్రస్తుతం రాహుకేతుదోష పూజా సామగ్రి ప్యాకింగ్, రూ.500ల కౌంటర్‌ను పర్యవేక్షిస్తున్న జూనియర్ అసిస్టెంట్ కె.సురేష్‌రెడ్డిని అదనంగా పిఆర్‌ఓ ఫైల్స్ పిఆర్‌ఓ కార్యాలయ బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. లడ్డు పోటును సేవకులను పర్యవేక్షిస్తున్న వెంకటస్వామిని గోశాలకు,పిఆర్‌ఓ కార్యాలయంలో పని చేస్తున్న బి.నాగభూషణం నాయక్‌ను దానితో పాటు రూ.200ల టిక్కెట్లును పర్యవేక్షించాలని సూచించారు. కాగా రూ.500లరాహుకేతు దోష నివారణ మండపంలో పని చేస్తున్న ఎల్ శేఖర్ బాబును రూ.750ల రాహుకేతుదోష నివారణ పూజల మండపం మీడియా పాయింట్‌లో పని చేస్తున్న అచ్చయ్యను రూ.500ల రాహుకేతు మండపానికి మరో మీడియాపాయింట్‌లో ఉన్న పురుషోత్తంను రూ.500ల రాహుకేతు మండపానికి అమ్మవారి సన్నిధిలో పని చేస్తున్న కె. బాస్కర్‌రెడ్డిని భక్త కన్నప్ప సదన్‌కు అక్కడ పని చేస్తున్న ఎం.మోహన్‌రావును అమ్మవారి సన్నిధికి జనరల్ సెక్షన్‌ను పర్యవేక్షిస్తున్న కళ్యాణ్ చక్రవర్తిని గంగా సదన్‌కు అక్కడ పని చేస్తున్న ఎం.రవిచంద్రన్‌ను సిఆర్‌ఓగా నియమించారు.అక్కడ పని చేస్తున్న సి.దామోరాజును మీడియాపాయింట్‌కు రూ.500ల రాహుకేతుదోష నివారణ మండపంలో పని చేస్తున్న పి,చంద్రశేఖర్‌ను రూ.1500ల రాహుకేతుదోష నివారణ మండపానికి పబ్లికేషన్స్ స్టాల్స్ పని చేస్తున్న ఎ.కిరణ్‌ను మైక్ అనౌన్స్‌మెంట్‌కు అక్కవ పని చేస్తున్న కె.శివయ్యను పబ్లికేషన్ స్టాల్స్‌కు రూ.750ల రాహుకేతుదోష నివారణ మండపంలో పర్యవేక్షిస్తున్న వి. వేణుగోపాల్, కె. ఇందుకుమార్‌రెడ్డిలను రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజల మండపానికి బదిలి చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. బదిలీల్లో సాగానికి సగం అవుట్ సోర్సింగ్ ఒప్పంద ఉద్యోగులు ఉన్నారు. వారికి కీలకమైన శాఖలను అప్పగించి రెగ్యూలర్ ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్నారనే అసంతృప్తి ఉద్యోగుల్లో చోటు చేసుకుంది.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు

నిర్భయంగా ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకొండి
-ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్
-దొంగ ఓట్లకు ప్రయత్నిస్తే చర్యలు
-ఓటరు స్లిప్‌తో పాటు ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి
-కలెక్టర్ వెంకట రమణారెడ్డి

తిరుపతిరూరల్, మార్చి12 ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి పంపిణి పూర్తి చేసినట్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాల బ్లాక్1లో పోలింగ్ సామాగ్రి పంపిణి విధానం పరిశీలించి, జాగ్రత్తలు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ, ఏ.పి.ఓలు, ఇతర పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో చెక్ లిస్టు జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్స్, పేపర్ సిఎల్, బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్లు ఇప్పటికీ పూర్తిగా పరిశీలించినట్లు తెలిపారు. పోలింగ్ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఓటర్లు ఓటరు స్లిప్‌తో పాటు ఫోటో ఐడి తప్పనిసరిగా తీసుకెళ్ళాలన్నారు. దొంగ ఓట్లకు ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కనక నరసారెడ్డి, నగరపాలక అసిస్టెంట్ కమిషనర్ సునీత, రిటైర్డ్ జె..సి. చంద్రమౌళి, పి.ఓ., ఏ.పి.ఓలు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవత కాలం సంక్షేమపథకాలు కావాలంటే సిఎంగా జగనే ఉండాలి

-జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి, మార్చి12 ప్రభాతవార్త :



జీవిత కాలం సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డే ఉండాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, కమ్యూన్యూటీ బోర్డుడెవలప్‌మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వైఎస్ఆర్‌సిపి ఆరిర్భావించి 13 సంత్సరాలు అయిన సందర వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో పార్టి శ్రేణుల నడుమ దివంగత మాజి సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాల వేసి నివాళర్పించారు. 13కిలో కేక్‌ను కట్ చేశారు. ఆయన మాట్లాడు తూ కరోనాతో ప్రపంచ మంతా గడగడ లాడుతున్న మయంలో కూడ పేదలకు సంక్షమ పదకాలను అందజేసిన ఘనత సిఎందేనన్నారు.కరోన సమయంలో ఆర్దిక ఇబ్బందులు ఉన్నా లెక్క చేయక అక్క,చెల్లెమ్మలు,అన్న తమ్ముదులు, అవ్వ, తాతలు ఇబ్బంది పడకూదని సంక్షేపథకాలను పేదలకు ఇచ్చారని తెలిపారు. తండ్రికి తగ్గతనయుడని కితాబు ఇచ్చారు.సిఎం పేదల కోసం పరితపిస్తుంటే టిడిపి వారు అబద్దపు ప్రచారాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అయిన తర్వాత గడపగడపకు మనప్రభుత్వం కర్యాక్రమం నిర్వహిస్తానని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పదకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తానని తెలిపారు.సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద,చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ,పద్మసాలే కార్పోరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు నెమ్మపూడి సురేష్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ,పోలేరమ్మ ట్రస్టుబోర్డు మాటి చైర్మన్ పి.ప్రసాద్‌రెడ్డి,మండల కన్వీర్ జిడిల్లిబాబు,నాయకులు లక్కమనేని కోటేశ్వరరావు,కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా ఆవిర్భావదినోత్సవ వేడుకలు

తిరుపతినగరం, మార్చి 12 ప్రభాతవార్త



వైకాపా 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలును ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం కార్యాలయం వద్ద రేణిగుంట మండలంలోని పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలోరేణిగుంట మండలం సింగిల్‌విండో చైర్మన్ గణేష్‌రెరడ్డి, తిరుపతి కార్పోరేట్ మునిరెడ్డి, ఎంపిటిసి లోకనాథరెడ్డి, ఉపసర్పంచ్‌శ్రీహరి, శివారెడ్డి, అల్లికేశం, కేశవరెడ్డి, వైకాపా సోషల్‌మీడియా ఇన్‌ఛార్జి తిరుమల్‌రెడ్డి, దేవరాజులురెడ్డి, డిల్లీరెడ్డి, చెంగారెడ్డి, చీరాలరెడ్డి, వన్నెకుల జ్యోతిసుబ్రమణ్యం తదతితరులు పాఆల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి సిపాయి సుబ్రమణ్యంకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నివర్గాల సంక్షేమం కోసమే వైకాపా ఆవిర్భావం

- ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్
- ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసమే సిఎం వైఎస్ జగనన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కుప్పంలోని తన క్యాంప్ కార్యాలయంలో 13వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా సిఎం జగనన్న నాయకత్వంలో రాష్ట్ర చరిత్రలోనే సంచలనం కలిగించిన పార్టీ అన్నారు. 2019 ఎన్నికల్లో గతంలో ఏ పార్టీకి రాని విధంగా 151 ఎమ్మెల్యే సీట్లను వైకాపా దక్కించుకుందన్నారు. పార్టీ పట్ల, సిఎం జగనన్న పాలన పట్ల రాష్ట్ర ప్రజలు, కార్యకర్తలు విశ్వాసం చూపుతున్నా రన్నారు. సిఎం జగనన్న సుదీర్ఘపాదయాత్రతో తన రెక్కల కష్టంతో పార్టీని అధికారంలో తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజల మనసులు గెలుచుకున్నారన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా వైకాపా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, నేతలు సిపి మనోహర్, రాజా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా వైసిపి ఆవిర్భావం

వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి, మార్చి 12 ప్రభాతవార్త:




వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ఆవిర్భవించినట్లు వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం పార్టీ చంద్రగిరి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 80 శాతానికి మించి వున్న నిరుపేదల కొరకు నవరత్నాలు పథకాలను క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అంతకు ముందు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించివ్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాదవరెడ్డి, నాయకులు సి.ఎం.కేశవులు (డాక్యుమెంట్ రైటర్ బుజ్జి ), మస్తాన్, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, అగరాల భాస్కర్ రెడ్డి, అగరాల దేవారెడ్డి, విరూపాక్షి శంకర్ రెడ్డి, ఆదికేశవులు రెడ్డి, బోడ్రెడ్డిగారి విజయ్‌కుమార్ రెడ్డి, ఫాజిలా , సూరి, పసల నాగాజు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డదారుల్లో బోగస్ ఓట్లతో గెలవడమే వైసిపి పని

-దొంగ ఓటర్లు..మీ జీవితం నాశనం చేసుకోకండి
-మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ




తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 12 ప్రభాతవార్త:

వైసిపి అధికారంలోకి వచ్చాక జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నిక, కార్పొరేషన్, సర్పంచ్, ఎంపిటిసి,జడ్పీడిసి తదితర ఎన్నికల్లో కేవలం అక్రమమాలు, అడ్డదారుల్లో, బోగస్ ఓట్లతో గెలవడమే పనిగా పెట్టుకుందని టిడిపి సీనియర్ నాయకురాలు,మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆరోపించారు.ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు సురేంద్రకుమార్, బుల్లెట్ రమణ,ఆర్‌సి.మునికృష్ణ,దంపూరి భాస్కర్‌యాదవ్, ఊట్ల సురేంద్రనాయుడు,మునిశేఖర్,మన్నెం శ్రీనివాసులుతో కలిసి సుగుణమ్మ మాట్లాడుతూ..ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపరుస్తున్న అభ్యర్థి ఓడిపోతాడనే భయంతోనే మాజీ ఎమ్మెల్యే ఈ దొంగ ఓట్ల ప్రస్తవన తీసుకొస్తోంది అన్న ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి మాటలను ఖండిస్తున్నామన్నారు.తాము స్వయంగా దోర్ టు దోర్ తిరిగి దొంగ ఓటర్లను కనిపెట్టామని,అధికారులు సైతం ఇందులో నిజం గ్రహించారన్నారు.దొంగ ఓటర్లపై చర్యలు తీసుకోవడానికి తాము చట్ట,న్యాపరంగా ఏ పోరాటం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు.దొంగ ఓటర్లు వారి జీవితంతో పాటు కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని, అలా చేసుకోవద్దని హితవు పలికారు.పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు,పకడ్బందీ ఏర్పాట్లు,అలాగే దొంగ ఓటర్లపై ప్రత్యేక నిఘా ఉంటుంది కాబట్టి దొంగ ఓట్లు వేసే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. దొంగ ఓట్ల సంస్కృతికి,అక్రమాలు,అరాచకాలకు ఫుల్ స్టాప్ పెట్టాలంటే..టిడిపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంత్‌కు,రెండవ ఓటు పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేష్‌రెడ్డి,ఏపి టీచర్స్ ఫెడరేషన్ బలపరిచిన రమణారెడ్డి,పిడిఎఫ్ ఉపాధ్యాయ అభ్యర్థి బాబురెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు మృతి

-కారుపైకి దూసుకెళ్లిన ట్యాంకర్





-మృతుల్లో ఇద్దరు సింగపూర్ నుంచి వచ్చిన దంపతులు
-మరొకరు పార్ట్‌టైం డ్రైవర్‌గా పని చేసే విద్యార్థి

నగరి, మార్చి 12 ప్రభాతవార్త:

ప్రయాణిస్తున్న కారులోనే ముగ్గురు అనంత లోకాలకు చేరుకున్న ఘోర రోడ్డు ప్రమాదం నగరి మున్సిపాలిటీ ధర్మాపురం వద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసంతి కథనం మేరకు... తమిళనాడు చెన్నైకి చెందిన యువరాజన్(42), నాగజ్యోతి(42), ఉద్యోగ రీత్యా సింగపూర్ ఉంటూ సింగపూర్ సిటిజన్ షిప్ తీసుకున్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతో పాటు పలు ప్రాంతాలు చూడానికి సింగపూర్ నుంచి టూరిస్ట్ వీసాపై ఆదివారం వేకువ జామున చెన్నై విమానాశ్రయానికి చేరుకున్నారు. ఓలా క్యాబ్ యాప్ ద్వారా తిరుమలకు వెళ్ళడానికి క్యాబ్ బుక్ చేసుకున్నారు. ఈ మేరకు క్యాబ్ డ్రైవర్‌గా ఇళంగోవన్(20) కారులో వారిని తీసుకుని తిరుమలకు బయలుదేరాడు. మార్గ మధ్యంలో నగరి మున్సిపాలిటీ ధర్మాపురం వద్ద వీరు వెళుతున్న కారును ఎదురుగా వచ్చిన ట్యాంకర్ ఢీకొని కారుతో పాటు రోడ్డు పక్కనే పల్లపు ప్రాంతంలో ఉన్న పచ్చికలోకి దూసుకుపోయింది. కారులో ఉన్న వారు కారుతో సహా నలిగిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేన్ ద్వారా కారును బయటకు లాగి అందులోని మృతదే హాలనువెలుపలకుతీసిఏరియాఆస్పత్రికితరలించారు.పరారీలోఉన్న డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఘనంగా గాలి జగదీష్ జన్మదిన వేడుకలు

పుత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త :



దివంగత ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ట్రస్ట్ (జిఎంకె ట్రస్ట్ ) అధినేత గాలి జగదీష్ జన్మదిన వేడుకలు ఆదివారం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. గాలి జగదీష్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో పుత్తూరు, నగరి ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. వీటితో పాటు స్థానిక ఆలయాల్లో జగదీష్ పేరిట పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలని సభ్యులు ఆకాంక్షించారు. భవిష్యత్‌లో జిఎంకె ట్రస్ట్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమాల్లో దాసరి విజయ్‌చౌదరి, ఆలం సాయి, ముబారక్, గోపి, నాథముని, ధర్మారావు, నటరాజ్ రెడ్డి, కిరణ్, రూపేష్, అజిత్, హరీష్, వెంకటేష్, మున్నా, పృధ్విరాజ్, విజయశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలపై పోలీసుల దాడులు

- పోలీసుల అదుపులో జూదరులు - 9 సెల్‌ఫోన్లు రూ.లక్షా 15 వేలు స్వాధీనం
- కోడిపందేలు, బెట్టింగ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు - డీఎస్పీ

గూడూరు, మార్చి 12 ప్రభాతవార్త

గుట్టుచప్పుడు కాకుండా కోడిపందేలు నిర్వహిస్తున్న స్థావరాలపై ఆదివారం పోలీసులు మెరుపు దాడులు చేశారు. పోలీసుల వివరాల మేరకు, తొమ్మిది మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. గూడూరు మండలం చెంబడిపాలెం గ్రామ సమీపంలో కోడిపందేలు ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. మెరుపు వేగంతో పందెంరాయుళ్లను పట్టుకున్నారు. ఈ దాడుల్లో జూదరులతో పాటు నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కోడిపందేలు ఆడుతున్న వారిలో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి లక్షా 15 వేల రూపాయలు నగదుతో పాటు 9 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనానరు. పట్టుబడిన వారిపై రౌడీషీట్లు తెరుస్తామని హెచ్చరించారు. తమ సిబ్బందికి రివార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ దశరధరామారావు, ఎస్ఐ బ్రహ్మానాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయేది చంద్రన్న ప్రభుత్వమే

- వాలంటీర్లు ప్రచారం చేసినా మూల్యం చెల్లించుకోక తప్పదు - మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు, మార్చి 12 ప్రభాతవార్త :

రాబోయేది చంద్రన్న ప్రభుత్వమే అని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వాలంటీర్లు ప్రచారంచేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గూడూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. వాలంటీర్లు ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొనడం, ఓటర్లను తరలించడంలో, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంలో ప్రయత్నిస్తే వారిపై ఫొటోలతో సహా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటి వరకు వాలంటీర్లకు ఎంతో సౌమ్యంగా చెప్పి చూశామని తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో వాలంటీర్లు జోక్యం చేసుకోరదని కేంద్ర ఎన్నికల కమిషన్ స్పష్టంగా జీవో జారీ చేసిందని గుర్తు చేశారు. గూడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, పట్టణంలోని ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు వాలంటీర్ల కదలికలపై నిఘాపెట్టారన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్దంగా వారు ప్రవర్తిస్తే అలాంటి వారి పేరు వివరాలు ఎలక్షన్ కమిషన్‌కు పంపిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయిల్‌కుమార్, టీడీపీ సాంస్కృతిక విభాగం కార్యదర్శి దువ్వూరు జనార్దన్, గూడూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుమ్మం అదురుతోంది..

పుంగనూరు, మార్చి 12 ప్రభాతవార్త :

వందల ఏళ్ళక్రితం ఇక్కడి పాలకులు తమ వైభవాన్ని చాటుతూ నిర్మించిన కోటగుమా ్మనికి చివరి దశ వచ్చింది. 1896లో నిర్మించిన ఈగుమ్మం నుంచీ గతంలో ఎటువంటి వాహనాల రాకపో కలకు అస్కారముండేదికాదు. అటువైపు మాణిక్యవరదరాజసా ్వమి గుడివెనుక ట్యాంకు వద్ద తలుపులు మూయబడితే, ఇటువైపు కోటగుమ్మం వద్ద పహారాలో సైనికులుండేవారు. ఈమధ్యన ఉన్న నగరివీధి తదితర ప్రాంతాలలో గతపాలనా కాలంలో జనం సంచరించే వారు కాదు. ఈప్రాంతం మొత్తం పాలకుల కుటుంబాలు మాత్రమే నివసించేవి. అయితే జమీందారుల పాలనా కాలం గతించిన తరువాత ప్రస్తుతం ఈప్రాంతమంతా జనావాసాలుగా మారిపోయింది. నగరివీధిగుండా తారురోడ్డుకూడా వేశారు. గుమ్మంలోపల ఉన్న ప్రతిమలన్నీ పూర్తిగా రూపురేఖలు లేకుండాపోయాయి. పెద్దపెద్ద వాహానాల రాకపోకల అదురుకు గుమ్మంపైన ఉన్న ప్రతిమలు కూడా తలలూడిపోయి రూపురేఖలు లేకుండాపోతున్నాయి. నిత ్యం వస్తున్న వాహనాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని జనం ఫిర్యాదు చేస్తున్నారు. పాలకులు స్పందించి ఇక్కడి నిర్మాణాలు దెబ్బతినకుండా కాపాడాలని జనం విజ్ఞప్తిచేస్తున్నారు.

# రాష్ట్రంపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి నారా లోకేష్

-ఆయనకు మేము నేర్పవలసిన అవసరం లేదు -మాజీ మంత్రి అమరనాథరెడ్డి

పలమనేరు,మార్చి 12 ప్రభాతవార్త:

రాష్ట్రంపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తికి తాము నేర్పవలసిన అవసరం లేదని మాజీ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ మంత్రి సవాల్‌కు మేం సై..చర్చలకు మీరు సిద్ధమా అని ప్రశ్నించారు.నారా లోకేష్‌కు తప్పుడు సమాచారం ఇచ్చి తానే మాట్లాడిస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని రాష్ట్రంలోని పరిస్థితి ప్రత్యేకంగా జిల్లాలోని పరిస్థితులు చిన్నపిల్లలకు సైతం తెలుసన్నారు.రాష్ట్రంపై ప్రస్తుత మంత్రుల కన్నా అధిక అవగాహన ఉన్న వ్యక్తి నారా లోకేష్ అని ఆయన మంత్రిగా ఉన్న సమయంలో ఏ ప్రాంతానికి ఎటువంటి పరిశ్రమలు,అభివృద్ధి పనులు చేపట్టాలన విషయాలను గుర్తించి పనులు చేపట్టారని తెలిపారు.ఈనెల 12 చర్చకు సిద్ధమని తెలిపి అధికారులను పంపి ఎన్నికల కోడ్ ఉందంటు నారా లోకేష్‌ను పంపి వేసి ప్రస్తుతం తాము చర్చలకు రాలేదని ప్రకటించడం సరికాదన్నారు.ఈనెల 14 నుండి 17 వరకు తంబలపల్లెలో ఉంటామని ఎప్పుడు చర్చకు వచ్చిన తాము సిద్దమని తెలిపారు.టిడిపిలో చేపట్టిన అభివృద్ధి,వైకాపాలో మీరు చేసిన అభివృద్ధిపై చర్చించటానికి తాము సిద్దంగా ఉంటామన్నారు.

# గంగమ్మ దర్శనానికి క్యూకట్టిన భక్తజనకోటి

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 12 ప్రభాతవార్త :



శక్తిక్షేత్రం బోయకొండపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం కొండ దినం కావడంతో రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలిరావడంతో అమ్మవారి కొండ భక్తజనసంద్రమైంది. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు, వేదపండితులు వేకువజామునే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో రద్దీగా కనిపించాయి. విశేష సంఖ్యలో వచ్చిన యాత్రీకులకు ఆయల ఛేర్మన్ మిద్దింటి శంకరానారాయణ, ఇఒ చంద్రమౌళి, అధికార, సిబ్బంది సేవలందించారు. ఈనెల 13న ఆలయంలో హుండీ లెక్కింపును నిర్వహించనున్నట్లు ఛేర్మన్, ఇఒలు తెలిపారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

నాయుడుపేట, మార్చి 12 ప్రభాతవార్త :



నాయుడుపేట పట్టణంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసం వద్ద ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పార్టీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆదరణలో అధికారం చేపట్టిన తర్వాత పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలద్వారా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాజన్న రాజ్యాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు అండదండలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, ఎఎంసి ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ కృష్ణారెడ్డి, చదలవాడకుమార్ తదితరులు పాల్గొన్నారు.